ప్రాదేశిక ఎన్నికలపై కసరత్తు!

- అవకాశాలను పరిశీలిస్తున్న ప్రభుత్వం
- వచ్చే మూడు మాసాలు ప్రతికూలం
- వార్షిక పరీక్షలు, వేసవి సెలవులు
- జూన్‌లో నిర్వహించే అవకాశం
- జిల్లాల పునర్ వ్యవస్థీకరణకు వెళితే మరింత ఆలస్యం

ఆంధ్రప్రభ, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సరిగ్గా రెండేళ్ల తరువాత గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించింది. దాదాపు ఏడాదిన్నర ఆలస్యంగా గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించింది. గత ఏడాది డిసెంబర్ మాసంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల తరువాత అనూహ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపల్ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. రాజకీయ పక్షాలు ఊహించని విధంగా మునిసిపల్ ఎన్నికల కసరత్తును గత జనవరి మాసంలో ప్రారంభించింది. ఫిబ్రవరిలో పూర్తి చేసింది. అటు గ్రామ పంచాయతీ..ఇటు మునిసిపల్ ఎన్నికలలో అధికార పార్టీ పైచేయు సాధించింది. అక్కడక్కడ మాత్రమే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కొంత పోటీని ఇచ్చింది. కాంగ్రెస్ అధికారం చేపట్టి రెండేళ్ల తరువాత ప్రజలలో కొంత వ్యతిరేకత కనిపించినా గ్రామ పంచాయతీ ఎన్నికలు..మునిసిపల్ ఎన్నికలలో పెద్దగా కనిపించలేదు. మెజార్టీ పంచాయతీలు..మునిసిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది.

సమయం తక్కువగా ఉండటంతో..

ఈ నేపథ్యంలో ప్రాదేశిక ఎన్నికలను కూడా పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోంది. మునిసిపల్ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే మండల పరిషత్.. జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ భావించింది. అయితే సమయం తక్కువగా ఉండడంతో ప్రాదేశిక ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం కారణంగా గ్రామ పంచాయతీ..మండల పరిషత్ ఎన్నికలు ఆగిపోయాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జారీ చేసిన జీవోపై కోర్టు స్టే విధించడంతో ప్రభుత్వం మొదట గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే నిర్వహించింది. తాజాగా మునిసిపల్ ఎన్నికలను కూడా పూర్తి చేసింది. మిగిలిపోయిన మండల పరిషత్..జిల్లా పరిషత్ ఎన్నికలను కూడా నిర్వహించే అవకాశం ఉంది. త్వరలో రైతుభరోసా కింద రైతుల బ్యాంకు ఖాతాలలో పెట్టుబడి సహాయంను జమచేసి ప్రాదేశిక ఎన్నికలకు వెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తున్నట్లు ప్రచారం జరిగింది. సమయం లేకపోవడంతో ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చుకున్నట్లు సమాచారం.

జూన్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశం..

మున్సిపల్ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే ప్రాదేశిక ఎన్నికలు జరుగుతాయని రాజకీయ వర్గాలలో ప్రచారం జరిగింది. ప్రభుత్వం కూడా ఈ దిశగా అడుగులు వేయడంతో ప్రచారం మరింత జోరుగా నడిచింది. ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు ప్రస్తుతం సమయం అంత అనుకూలంగా లేదని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుత ఫిబ్రవరి.. వచ్చే మార్చి మాసాలలో ఇంటర్..పదో తరగతి పరీక్షలు ఉన్నాయి. ఆతరువాత పాఠశాలల్లో వార్షిక పరీక్షలు ఉంటాయి. ఏప్రిల్ చివరి వారం నుంచి వేసవి సెలవులను ప్రకటిస్తారు. ఈ కారణంగా వచ్చే మూడు మాసాలు ప్రదేశిక ఎన్నికల నిర్వహణకు ప్రతికూలంగా ఉండే అవకాశం ఉంది. మే మాసంలో ప్రాదేశిక ఎన్నికల కసరత్తును ప్రారంభించి జూన్‌లో నిర్వహించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు రాజకీయ వర్గాలలో ప్రచారం జరుగుతోంది. జూన్‌లో ఖరీఫ్ సీజన్ కూడా ప్రారంభం అవుతుంది. ఖరీఫ్‌కు ముందుగానే రైతుల ఖాతాలలో రైతుభరోసా సొమ్మును జమ చేసి ఎన్నికలను నిర్వహించే అవకాశం లేకపోలేదు. ఈనెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో జిల్లాల విభజనపై ప్రభుత్వ నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. జిల్లాల విభజన లేదా పునర్ వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయిస్తే ప్రాదేశిక ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశం లేకపోలేదు.

ఎల్లమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.6.91 లక్షలు

బొంరాస్ పేట్, ఫిబ్రవరి 16 (ఆంధ్రప్రభ) : దుద్యాల మండలం శ్రీ పోలేపల్లి రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో సోమవారం ఆలయ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్, దేవాలయ ఈవో రాజేందర్ రెడ్డి, కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపును చేపట్టారు. ఈ లెక్కింపులో లక్షల 91 వేల 523 రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. గత సంవత్సరం హుండీ లెక్కింపులో ఆదాయం రూ. 5,70,244 రాగా, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రూ.1,21,279 అధికంగా వచ్చినట్లు వారు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపులో ఆలయ కమిటీ

పోలీసుల అదుపులో ముగ్గురు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 16 (ఆంధ్రప్రభ) :
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నూతన ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంపై ఇమ్రాన్, నయాన్, నరేంద్ర ముగ్గురు వ్యక్తులు రాళ్లదాడికి పాల్పడ్డారు. మున్సిపల్ కార్యాలయం వెనక, ముందు భాగం నుండి రాళ్లు రువ్వడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు డీసీపీ నారాయణరెడ్డి తెలిపారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

వేలం తేది : 25-02-2026న ఉ॥11.00గం॥లకు

క్ర.సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు
1	జూబ్లీహిల్స్	103942520681	అనుగు ఎస్ రెడ్డి
2	జూబ్లీహిల్స్	103942520653	అనుగు ఎస్ రెడ్డి

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

హైకోర్టుకు పైలెట్!

- కేసును కొట్టివేయాలని పిటిషన్
- అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి
- నేడు కేసు విచారణకు వచ్చే అవకాశం

ఆంధ్రప్రభ, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లాలోని తాండూరు మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో కౌంటింగ్ కేంద్రం వద్ద జరిగిన ఘటనకు సంబంధించి పట్టణ పోలీసులు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసును నమోదు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని పైలెట్ రోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. కౌంటింగ్ కేంద్రంలోకి కాంగ్రెస్ ఎమ్మెల్యేను అనుమతించిన పోలీసులు..తమను మాత్రం అడ్డుకున్నారని ఇదే విషయంపై పోలీసు అధికారులను ప్రశ్నించినట్లు హైకోర్టులో వేసిన పిటిషన్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దల వత్తిడితో పోలీసులు తప్పుడు కేసును నమోదు చేశారని ఆయన హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌లో పేర్కొన్నట్లు సమాచారం. అదే సమయంలో పోలీసులు అరెస్ట్ చేయకుండా కూడా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. హైకోర్టులో పైలెట్ రోహిత్‌రెడ్డి వేసిన పిటిషన్ మంగళవారం విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు తాండూరు పట్టణ పోలీసు స్టేషన్‌లో నమోదు అయిన కేసుకు సంబంధించి పోలీసులు పైలెట్ రోహిత్ రెడ్డితో పాటు కేసులో పేర్కొన్న ఇతర పార్టీ నేతల కొరకు ముమ్మర గాలింపు చేపట్టారు. కేసులో రోహిత్ రెడ్డితో పాటు 8 మంది పార్టీ నేతల పేర్లను చేర్చారు. తాజాగా మరికొంద మందిని కూడా కేసులో చేర్చినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తం 30మంది బిఆర్ఎస్ పార్టీ నేతలను కేసులో చూపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు బిఆర్ఎస్ వర్గాలు అనుమానిస్తున్నాయి. ఓట్ల లెక్కింపు సమయంలో కౌంటింగ్ కేంద్రం బయట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడంతో పాటు పోలీసుల విధులను అడ్డుకునే ప్రయత్నం చేశారని పేర్కొంటూ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు.

ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి - 400069, మహారాష్ట్ర.
నాగారం శాఖ : పాత నెం.107/3/3, కొత్త నెం.9-948, ఖాసరా నెం.308/1, 1వ అంతస్తు, ఎస్‌వినగర్, మెయిన్ రోడ్డు, వాటర్ ప్లాంట్ రోడ్డు, నాగారం గ్రామం మరియు మున్సిపాలిటీ, కీసర మండలం, మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం పిన్ : 500083 , జిల్లా - మేడ్చల్

ఇ-వేలం-అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదువుకోబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. ఇందుమూలముగా యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు(లు) కు తెలియజేయునది ఏమనగా అధార్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క **నాగారం శాఖ** యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొనబడిన తనఖా ఉంచిన స్థిరాస్తి, స్వాధీనం చేసుకోబడినందున దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం ఎలాంటి తెలియని రుణభారాలతో **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే పద్ధతిన"** విక్రయించబడును.

క్ర స ం.	రుణగ్రహీత (లు)/ సహరుణగ్రహీత (లు)/ గ్యారంటారు(లు)	డిమాండ్ నోటీస్ తేదీ మరియు మొత్తం	స్థిరాస్తి యొక్క వివరం	రిజర్వు ధర (ఆర్‌పి)	బయానా సొమ్ము ధరావతు (ఇఎండీ) (ఆర్‌పి యొక్క 10%)	స్వాధీనతా స్వభావం
1.	(లోన్ కోడ్: 26110000095 నాగారం శాఖ) రమావత్ రఘు (రుణగ్రహీత) వరలక్ష్మి వరలక్ష్మి (సహ రుణగ్రహీత)	09-10-2025 ₹ 8,68,615.00	గండిచెరువు హెచ్/ఓ కోహెడ గ్రామం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా, గండిచెరువు గ్రామ పంచాయతీ వద్ద గల గ్రామకంఠంలో విస్తీర్ణం 100చ.గ.లు లేదా 83.61 చ.మీ.లకు తత్సమానం (నెం.3-16 కలిగిన కూలగొట్ట బడిన ఇల్లు) పూర్తిగా. సరిహద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : ఓపెన్ ప్లాట్ ఉత్తరం : పూజారి సుధాకర్ గౌడ్‌నకు చెందిన ఇల్లు, దక్షిణం : చోదరిమెట్టు సుదర్శన్‌నకు చెందిన ఓపెన్ ప్లాట్.	₹ 14,87,520.00 (పద్నాలుగు లక్షల ఎనభై ఏడు వేల ఐదు వందల ఇరవై రూపాయలు మాత్రమే)	₹ 1,48,752.00 (ఒక లక్షా నలభై ఎనిమిది వేల ఏడు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)	భౌతిక

1. కెవైసి, టెండరు ఫారం మరియు అంగీకరించిన నియమనిబంధనలు (టెండరు డాక్యుమెంట్లు)తో పాటు బయానాసొమ్ము ధరావతు యొక్క డిడి సమర్పించుటకు చివరి తేదీ: **23-03-2026న సా॥5.00గం.ల లోపు** పైన తెలిపిన శాఖ కార్యాలయ చిరునామా వద్ద లేదా https://bankeauctions.comలో అప్‌లోడ్ చేయబడినవి. చివరి తేదీ తరువాత స్వీకరించిన టెండరు డాక్యుమెంట్లు చెల్లుబాటుకాని టెండరుగా పరిగణించబడతాయి మరియు తదనుగుణంగా తిరస్కరించబడతాయి. ఇఎండిపై ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.
2. **ఆస్తి కొరకు బిడ్/ఆఫరు తెరచు తేది(వేలం తేది):** https://bankeauctions.com పై 24-03-2026న మ॥03.00గం.ల నుండి సా॥04.00గం.ల మధ్య
3. పైన తెలిపిన విధముగా ఆస్తిపై సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఎటువంటి ఏదేని బకాయిలకు ఏహెచ్‌ఎఫ్‌ఎల్ బాధ్యత వహించదు. ఆస్తి "ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన, ఏది ఉంటే అది ప్రాతిపదికన మరియు ఎలా ఉంటే అలా ప్రాతిపదికన" వేలం వేయబడుతుంది.
4. డిమాండు డ్రాఫ్ట్ **అధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** పేర మాత్రమే ఉండవలెను.
5. వేలం/ బిడ్డింగ్ వెబ్‌సైట్ https://bankeauctions.com ద్వారా 'ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్' ద్వారా మాత్రమే ఉంటుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రక్రియలలో పాల్గొనుటకు ముందు పూర్తి నిబంధనల కొరకు వెబ్‌సైట్ పరిశీలించవలసినదిగా కోరడమైనది.
6. ఆసక్తిగల బిడ్డర్లు https://bankeauctions.com/registration/signup లింక్ ద్వారా పోర్టల్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వద్ద వారి పేర్లు నమోదు చేసుకోవాలి మరియు ఉచితంగా వారి యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్ పొందగలరు. భావి బిడ్డర్లు వెబ్‌సైట్ https://bankeauctions.com ద్వారా సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందగలరు.
7. తదుపరి వివరాల కొరకు అధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి **దీపక్ జి, శాఖ (సంప్రదించవలసిన నెంబర్ 9246117475)** లేదా సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ప్రభాకరన్ (సంప్రదించవలసిన నెంబర్ +917418281709), ఇమెయిల్: tn@c1india.com & support@bankeauctions.com మొబైల్ నెంబర్: +917291981124/25/26ను సంప్రదించగలరు తేదీ నాటికి పైన తెలిపిన స్థిరాస్తులు/ హామీగల ఆస్తుల యొక్క అమ్మకం, అలినేటింగ్ మరియు/ లేదా డిస్‌పోజింగ్ నుండి ఏహెచ్‌ఎఫ్‌ఎల్/ ఏహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిపై ఎటువంటి నిలుపుదల ఉత్తర్వు మరియు/ లేదా కోర్ట్ ఇంజంక్షన్ లేదు.
8. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు అధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఏహెచ్‌ఎఫ్‌ఎల్), హామీగల రుణదాత యొక్క వెబ్‌సైట్ అనగా : www.aadharhousing.com లో ఇవ్వబడిన లింకను దయచేసి పరిశీలించగలరు.
9. వేలం కొరకు బిడ్ పెంపుదల మొత్తం **రూ.10,000/-** ఉంటుంది.
10. ఈ వార్తాపత్రిక ప్రచురణ మరియు దీనిలో కలిగి ఉన్న సమాచారం యావన్మంది ప్రజలకు తెలియజేయుట కొరకు ఉద్దేశించినది. ప్రింట్, డిజిటల్, ఎలక్ట్రానిక్ పబ్లికేషన్ ఏదేని రూపం, ఇ-మెయిల్ లేదా వెబ్ పబ్లికేషన్ లేదా ఏదేని ఇతర విధానంలో పూర్తిగా లేదా అందులో భాగాన్ని తిరిగి రీప్రొడక్షన్, పంపిణీ, తెలియజేయుట లేదా ఇందులోని అంశాన్ని తిరిగి ప్రచురించుట పూర్తిగా నిరోధించబడినది. ఏ విధంగా నైనా పై విషయాన్ని ఎవరైనా అనధికారికంగా ఉపయోగిస్తే ఏహెచ్‌ఎఫ్‌ఎల్‌వారి తగిన చట్టపరమైన చర్యకు దారి తీస్తుంది.

ప్రదేశం: నాగారం
తేది:17-02-2026

సం/- అధీకృత అధికారి,
ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్